నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 28-4-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 236 పేజీలు: 4 వెల: రూ.1/-

కెసిఆర్ కృషితే దేశానికి ఆదర్శంగా తెలంగాణ

పార్టీ జెండాను ఆవిష్కరించిన మంత్రి తలసాని

హైదరాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర సాధన, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి వల్ల నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రాష్ట్రం సాధించిన ఐదేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఇతర రాష్ట్రాలకు నమూనాగా మారిందన్నారు. సోమవారం టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్దనే పార్టీజెండాను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన పార్టీ 20 వసంతాలు పూర్తిచేసుకుందన్నారు. ఆరేళ్ల కాలంలో ఎన్నోఅభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలతో రాష్ట్రం దూసుకుని పోతోందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సికింద్రాబాద్‌పార్లమెంట్‌నియోజక వర్గం ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్, కార్పొరేటర్లు అత్తెల్లి అరుణ, ఆకుల రూప తదితరులు పాల్గొన్నారు.

మరికొంతకాలం పాటు లాక్‌డౌన్ కొనసాగింపు

న్యూఢిల్లీ,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): కరోనా కట్టడికి మరి కొన్నాళ్లపాటు లాక్‌డౌన్ ను కొనసాగించడమే మేలని పలువురు ముఖ్యమంత్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేగాక లాక్‌డౌన్ కారణంగా ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఆర్థిక ప్యాకేజీని ప్రకటించి ఆదుకోవాలని మరికొందరు ప్రధానిని కోరారు. కరోనా కట్టడికి దేశ వ్యాప్తంగా విధించిన లాక్‌డౌన్ మే 3తో ముగియనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ముగిసింది. దేశంలో కరోనా విజృంభిస్తున్న వేళ.. ప్రధాని మోడీ ఇవాళ ఉదయం పది గంటలకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశమయ్యారు. లాక్ డౌన్ విధించిన తర్వాత నాలుగో సారి ప్రధాని మోడీ ఆయా రాష్ట్రాల సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ని ర్వహించారు. కరోనా కట్టడి తీసుకుంటున్న చర్యలు, లాక్‌డౌన్ పొడిగింపు, ఆంక్షల సడలింపు తదితర అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. సుమారు రెండున్నర గంటలకుపైగా ఈ వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈసందర్భంగా మోడీ మాట్లాడుతూ కరోనా నియంత్రణ చర్యలు బాగానే పనిచేస్తున్నాయన్నారు. లాక్‌డౌన్‌తో కరోనా కేసులు కూడా తగ్గించగలిగామని అన్నారు. అంతేగాక వలస కూలీలకు అందుతున్న సాయంపై కూడా

లాక్‌డౌన్‌తో నష్టపోయిన రాష్ట్రాలను ఆదుకోవాలి
వీడియో కానఫరెన్స్‌లో ప్రధానికి పలువురు సిఎంలు వినతి
కరోనా కట్టడి చర్యలపై సిఎంలతో ప్రధాని ఆరా
ప్రధాని మోడీ తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

ముఖ్యమంత్రులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కేసీఆర్ , వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు తొమ్మిది రాష్ట్రాల సీఎంలు, ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. కరోనా కట్టడికి దేశ వ్యాప్తంగా విధించిన లాక్‌డౌన్ మే 3తో ముగియనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం దేశమంతా ఉత్కంఠ రేపుతోంది. వైరస్ ఉధృతి కొనసాగుతున్న తరుణంలో మెజార్టీ రాష్ట్రాలు లాక్‌డౌన్‌ను కొనసాగించాలని పట్టుపడుతున్నాయి. మరోవైపు దేశ వ్యాప్తంగా రోజురోజుకూ కరోనా వైరస్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరగడంతో పాటు మృత్యుల సంఖ్యా 1000కి చేరువులో ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ లాక్‌డౌన్‌పై ఎలాంటి నిర్ణయంపై తీసుకుంటారనేది ఉత్కంఠగా మారింది. ఈ సమావేశంలో భాగంగా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచి ప్రధాని సమాచారాన్ని సేకరిస్తూనే వారి నుంచి సూచనలు సలహాలు తీసుకున్నారు. అయితే వైరస్ తీవ్రతను బట్టి కేంద్ర ప్రభుత్వం ప్రాంతాల వారిగా సడలింపు ఇస్తుందని తెలుస్తోంది. మరికొన్ని సేవలకు సడలింపు ఇస్తూనే లాక్‌డౌన్‌ను కఠినంగా అమలు చేసేలా కేంద్రం ఆలోచన చేస్తోంది. దీనిలో భాగంగానే వైరస్ వ్యాప్తి అధికంగా ప్రాంతాల్లో ఆంక్షలను మరింత కఠినతరం చేసి కేవలం నిత్యావసరాలకు మాత్రమే అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. అలాగే బస్సులు, ట్యాక్సీలు పరిమిత వేళల్లో తక్కువ మందితో తిరగడానికి అనుమతి ఇస్తారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. మరోవైపు తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్తాన్, తమిళనాడు లాంటి రాష్ట్రాలు మాత్రం మరో రెండు వారాల పాటు లాక్‌డౌన్ ఆంక్షలను కొనసాగించాలని కోరుతున్నాయి. ముఖ్యంగా ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడులో కరోనా వైరస్ విజృంభిస్తోంది. అదే స్థాయిలో మరణాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ తరుణంలో లాక్‌డౌన్‌ను ఎత్తివేస్తే తీవ్ర అనార్థాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాని దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు లాక్‌డౌన్ కొనసాగింపుకే మోదీ మొగ్గుచూపుతారని తెలుస్తోంది. మరోవైపు ప్రజల ప్రాణాల్ని కాపాడుకుంటూనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి వివిధ దేశాలు అనుసరించిన విధానాల్ని కూడా పరిశీలిస్తోంది. దీనిలో భాగంగానే మే 3 నుంచి దశల వారిగా లాక్‌డౌన్‌ను ఎత్తివేస్తారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. దీనిపై ప్రధాని మోదీ చేయబోయే ప్రకటన కీలకం కానుంది.

దేశంలో అనేక లాక్‌డౌన్ సడలింపులు

అన్ని రాష్ట్రాల సిఎంల అభిప్రాయం తీసుకున్న ప్రధాని
లాక్‌డౌన్ ఎత్తేసినా జాగ్రత్తలు తప్పనిసరి: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నేపథ్యంలో దేశంలో అమలులో ఉన్న లాక్‌డౌన్‌కు సంబంధించి అనేక సడలింపులు ఇచ్చామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రెడ్‌జోన్, హాట్‌స్పాట్ లు లేని ప్రాంతాల్లో పరిశ్రమలు, దుకాణాలు తెరుచుకోవచ్చని సడలింపులు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. భవనాలు, ప్రాజెక్టుల నిర్మాణాలకు కేంద్రం అనుమతిచ్చిందని, వ్యవసాయ పనులకు కూడా సడలింపులు ఇచ్చిందన్నారు. లాక్‌డౌన్ విషయంపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల అభిప్రాయాలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలుసుకుంటున్నారని తెలిపారు. 8 రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు లేవని, మర్కజ్‌కు వెళ్లొచ్చిన వారితోనే ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. దశల వారీగా లాక్‌డౌన్ ఎత్తివేయాలని కొన్ని రాష్ట్రాలు విజ్ఞప్తి చేశాయని, లాక్‌డౌన్ ఎత్తివేసినా రెండు నెలల వరకు జాగ్రత్తలు పాటించాలి కిషన్‌రెడ్డి సూచించారు. మాస్కులు లేకుండా ఏ ఒక్కరూ బయటకు రాకూడదని, ప్రతిఒక్కరూ భౌతికదూరం పాటించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోకి విదేశీ పెట్టుబడులు పెరగబోతున్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. మూడున్నర ఏళ్లకు సరిపడా ఆహార ధాన్యాలు మన దగ్గర ఉన్నాయని, కొత్తగా వ్యవసాయ ఉత్పత్తులను ఎలా దాచుకోవాలన్నదానిపై కసరత్తు చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

ధాన్యం తరుగు కిలోన్నరే: వినోద్

హైదరాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): ధాన్యం కొనుగోలులో కిలోన్నరనే కోత ఉంటుందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీ వినోద్ కుమార్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు, ఎఫ్సిఐ సిబ్బంది....రైతుల నుంచి ఐదారు కిలోల కోత పెడుతున్నారని...ఇది రైతులకు చాలా నష్టం చేస్తుందని వినోద్‌కు కాంగ్రెస్ నేత కోదండరెడ్డి తెలియజేశారు. దీనిపై స్పందించిన వినోద్ ధాన్యం కొలుగోలులో కిలోన్నరనే కోత ఉంటుందని, ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, వ్యర్థాల పేరుతో కిలోన్నర కంటే ఎక్కువ కోత పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కరోనాపై చైనానునిందిస్తూ కూర్చోవద్దు

వ్యాధి నివారణపైనే దృష్టి సారించాలి
ప్రపంచ ఆరోగ్య సంస్థకు నిధులు ఆపడంసరికాదు
బిల్‌గేట్స్ అభిప్రాయం

వాషింగ్టన్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి విషయంలో చైనాపై ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు దుమ్మెత్తిపోస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాపై ఆరోపణలు చేయడానికి ఇది సమయం కాదని అభిప్రాయపడ్డారు. మహమ్మారిని ఎదుర్కొనేందుకు సమర్థ ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థకునిధులు నిలిపివేయడం సరైన చర్యకాదని కూడా పరోక్షంగా ట్రంప్‌కు సూచనలు చేశారు. వైరస్ వెలుగులోకి వచ్చిన తొలినాళ్లలో చైనా సరైన చర్యలే చేపట్టిందని వారికి మద్దతుగా నిలిచారు. అయితే, తదనంతరం ఎక్కడ అదుపు తప్పిందో వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉందని చైనాకు హితవు పలికారు. ప్రముఖ అంతర్జాతీయ మీడియా సీఎన్ఎన్‌కు ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైరస్ వెలుగులోకి వచ్చిన వెంటనే కొన్ని దేశాలు చాలా వేగంగా స్పందించాయని.. తద్వారా భారీ ఆర్థిక నష్టం నుంచి బయట పడ్డాయని గేట్స్ తెలిపారు. ఈ విషయంలో అమెరికా మాత్రం విఫలమైందన్నారు. మానవాళిని రక్షించే శాస్త్ర సాంకేతికకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగాల్సిన తరుణమిదేనన్నారు. వేగంగా పరీక్షల నిర్వహణ, రోగులకు చికిత్స అందించడం, వ్యాక్సిన్‌ను వీలైనంత త్వరగా తయారు చేయడం వంటి కీలక అంశాలపై దృష్టి సారించాల్సిన సమయమిది అని వ్యాఖ్యానించారు. అలా కాకుండా చైనాపై ఆరోపణలు చేయడం వల్ల లక్ష్యం నుంచి పక్కదారి పట్టించడమే అవుతుందని అభిప్రాయపడ్డారు. ఇక డబ్ల్యూహెచ్‌ఓపై విమర్శలు చేయడాన్ని కూడా బిల్‌గేట్స్ తప్పుబట్టారు. ఈ మహమ్మారిని ఎదుర్కోవడంలో సంస్థ ఎనలేని కృషి చేస్తోందని కొనియాడారు. డబ్ల్యూహెచ్‌ఓతో అమెరికాకే మెరుగైన సంబంధాలు ఉన్నాయని అభిప్రాయ పడ్డారు. అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ డీసీజ్ కంట్రోల్(సీడీసీ)తో కలిసి పనిచేసినంతగా.. మరే సంస్థతో డబ్ల్యూహెచ్‌ఓ పనిచేయడం లేదని తెలిపారు. నిధుల్ని నిలిపివేయడం విచారకరం.. మిలిందా బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరఫున మరో 150 మిలియన్ డాలర్ల విరాళాన్ని ప్రకటించారు. దీన్ని కరోనా చికిత్సల్ని అభివృద్ధి చేయడం, వ్యాక్సిన్‌పై పరిశోధనలు, వైద్యారోగ్య వసతుల్ని మెరుగుపరచడం వంటి పనుల కోసం వినియోగించనున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మిలిందా తెలిపారు. ఈ మహమ్మారిని ఎదుర్కోవడానికి డబ్ల్యూహెచ్‌ఓ ఒక్కటే సరైన వేదికని ఆమె అభిప్రాయపడ్డారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో నిధుల్ని నిలిపివేయడం విచారకరమన్నారు. కరోనా వైరస్ వ్యాప్తిని కట్టడి చేయడంలో విఫలమైన అమెరికా.. చైనాపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. వైరస్‌పై ప్రపంచాన్ని అప్రమత్తం చేయడంలో చైనా సహా డబ్ల్యూహెచ్‌ఓ కూడా విఫలమైందని అధ్యక్షుడు ట్రంప్ ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సంస్థకు ఇవ్వాల్సిన నిధులను కూడా నిలిపివేశారు.

నిరంతరాయంగా పార్టీ సేవల: ఆరూరి

వరంగల్ రూరల్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): ఉద్యమపార్టీగా టిఆర్ఎస్ ప్రజలకు సేవలు నిరంతరాయంగా పాటు పడుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిత్యావసరాలను పంపిణీ చేశారు. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన సుమారు 400 మంది ఆటో డ్రైవర్లకు, అర్చకులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజంల కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే రమేష్ పంపిణీ చేశారు

టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరించిన కెసిఆర్. చిత్రంలో మంత్రులు కెటిఆర్, మహ్మూద్ అలీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కెకె తదితరులు ఉన్నారు.

నిరాడంబరంగా టిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ భవన్‌లో జెండా ఎగురేసిన పార్టీ అధినేత కెసిఆర్
తెలంగాణ తల్లి ,జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలలు
మాస్కులు ధరించి సామాజిక దూరం పాటించిన నేతలు
జిల్లాల్లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, పార్టీ నేతలు

హైదరాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన తెరాస ఆవిర్భావ వేడుకలు కరోనా కారణంగా సాదసీదాగా జరిగాయి. ఉద్యమ పార్టీ 20వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా తెరాస అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ భవన్‌లో పతాకావిష్కరణ చేశారు. ప్రగతి భవన్ నుంచి తెలంగాణ భవన్‌కు చేరుకున్న ఆయన పార్టీ ఆఫీస్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ప్రొ. జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కరోనా వైరస్ నేపథ్యంలో నిరాడంబరంగా జరిగిన పార్టీ 20వ ఆవిర్భావ వేడుకల్లో

నేతలు భౌతిక దూరాన్ని పాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీకార్యనిర్వాహక అధ్యక్షుడు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, హోం మంత్రి మహమూద్ అలీ, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ కే కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు వివిధ ప్రాంతాల్లో పార్టీ జెండాను ఎగురవేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిరాడంబరంగా నిర్వహించారు. జిల్లా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ మండల కేంద్రంలోని తన స్వగృహంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన వేల్పూర్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రక్తదానం చేశారు. రాష్ట్ర గిరిజన, స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక ఫంక్షన్ హాల్‌లో పారిశుద్ధ్యకార్మికులు, వలస కార్మికులు, పార్టీ కార్యకర్తలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. జంటనగరాల్లో అనేకమంది ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడే జెండాలను ఆవిష్కరించారు. నిరాడంబరంగా జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో ఆయా జిల్లాల్లో మంత్రులు, ముఖ్య నేతలంతా మాస్కులు ధరించి పాల్గొన్నారు. 2001 ఏప్రిల్ 27న ఆవిర్భవించిన తెరాస ఈ రెండు దశాబ్దాల కాలంలో ఎన్నో వ్యూహప్రతివ్యూహాలతో అనేక జయాపజయాలు, ఒడుదుడుకులు ఎదుర్కొని దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగింది. దేశ రాజకీయాలను ప్రభావితం చేసేలా 20వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించినా కరోనాతో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో నిరాడంబరంగా జరపాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలంతా ఎవరి ఇంటిపై వారు పార్టీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. వారం రోజుల పాటు రక్తదానం చేయాలని దిశానిర్దేశం చేశారు. దీంతో ఎక్కడికక్కడే పార్టీ ఆవిర్భావ వేడుకలు నిరాడంబరంగ ఆసాగాయి.

తెలంగాణ సాధించిన గొప్ప పార్టీ టిఆర్ఎస్

ఉద్యమ నేత సిఎంగా ఉండడం గర్వకారణం: ఎర్రబెల్లి

వరంగల్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్నిసాధించిన గొప్ప పార్టీ టీఆర్ఎస్ అని గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్రసాధన కోసం సుదీర్ఘంగా 14ఏళ్లపాటు పోరాటం చేసిన పార్టీ టీఆర్ఎస్ పార్టీనే అని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పార్టీని పెట్టి , ఆ లక్ష్యాన్ని ముద్దాడిన నేత కేసీఆర్ అని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం హన్మకొండలోని అమర వీరుల స్థూపం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రస్థానంలో ఎన్నో ఒడి దుడుకులు ఉన్నాయని, అయినా వాటిని ఎంతో మనోధైర్యంతో ఎదుర్కొని నిలిచిన వ్యక్తి కేసీఆర్‌అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిచిందని ప్రశంసించారు. ఉద్యమపార్టీ, ఉద్యమ నేత అధికారంలో ఉండడం వల్లనే అన్నీసాధ్యమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ ఆశయానికి అనుగుణంగా పార్టీని అగ్రస్థానంలో నిలపడం, అధికారంలోకి తీసుకు రావడానికి అహర్నశలూ కృషి చేస్తున్న పార్టీశ్రేణులకు మంత్రి ఎర్రబెల్లి ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన , తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తున్న పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లాంటి గొప్ప వాళ్ల నేతృత్వంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందని ఎర్రబెల్లి అన్నారు.

హన్మకొండలో పార్టీ ఆవిర్భావ వేడుల్లో భాగంగా జెండా ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

చరిత్రలో నేటినిజం

తం॥ శ్రీయుతుని పాదసేవయె
శ్రేయస్కు నానంగనట్టి 'చింతామణి'గా
మాయాంధులకొసగిన 'సా
రాయుల రాధు'ను దలంచి ప్రస్తుతులిడెదన్!!

(ఏప్రిల్ 28 కాళ్లకూరు నారాయణరావు జయంతి)

-రాధశ్రీ
సెల్: 9494481210

మానవుడు ప్రకృతిలో భాగం..

నేటినిజం
మంగళవారం 28-4-2020

దశాబ్దాల తరబడి నరికివేతకు గురైన మహా వృక్షాల స్థానంలో కొత్త కొత్త మొక్కలు మారాకు తొడుగుతున్న దృశ్యం భరత భూమి నలుచెరగులా విస్తరిస్తుండడం శివంకరం, శుభంకరం. అడవి ప్రతీక.. ప్రకృతి పతాక.. సృష్టి స్థితి సతత హరిత సంతులనం ప్రగతికి నిజమైన భూమిక. ఈ సంతులనం వృక్షజాలానికీ, జంతుజాలానికీ మధ్యగల శాశ్వతమైన అనుసంధానం. జీవజాలంలో మానవుడు సర్వోన్నతుడు, విచక్షణ వంతుడు, సంస్కార శోభితుడు, విజ్ఞాన విగ్రహుడు.. అందువల్ల సృష్టిగత సంతులనం మానవుని విచక్షణ వికాసంతో ముడివడి ఉంది. ఇలా ముడివడి ఉండడం అనాది జీవన వాస్తవం. అనంతమైన భౌతిక, బౌద్ధిక అభ్యుదయం. భారతదేశంలోని 'విచక్షణ' ఈ ప్రాకృతిక సంతులన పరిరక్షణకు,పరిపోషణకు దోహదం చేసింది. ప్రకృతిని ఆరాధించడం హైందవ జాతీయ సనాతన సంస్కారమైంది. ఈ సంస్కార ప్రభావం పంచభూతాల నుంచి ప్రసరించింది, పంచభూతాలను పరిరక్షించింది. మానవుడు ప్రకృతిలో భాగం, ప్రకృతి కంటె భిన్నమైన వాడు కాదు. ప్రకృతి సమగ్ర సృష్టిలో భాగం, సృష్టి కంటె భిన్నం కాదు. ఈ సృష్టిగత వాస్తవం హైందవ సమాజ స్థితం కావడం ప్రకృతి పరిరక్షణకు దోహదం చేసింది. అందువల్లనే భారతీయులు అనాదిగా నేలతో, నీటితో, నిప్పుతో, నిరంతర జీవన శ్వాస అయిన గాలితో, నింగితో ఏకాత్మ భావ భరితులయ్యారు. నేల, నీరు, నిప్పు, గాలి, నింగి పంచభూతాలు. సృష్టి పంచభూతాల సమాహారం. మానవుడు, సకల జీవరాశులు పంచభూతాల సమాహారం. ఇదీ అద్వైతం. సృష్టికర్త భూతపతి. పంచభూతాలలో వ్యాపించిన పరమశక్తి.. పంచభూతాలను పెంపొందించిన మానవుడు పరమశక్తిగా ఎదిగాడు. పరమశక్తిగా భాసించాడు. 'శివో భూత్వా శివం యజేత్'– సృష్టిగా మారి సృష్టికర్తగా మారి సృష్టిని, సృష్టికర్తను పూజించాలి– అన్నది జీవసత్యం.

విదేశీయులు భరతభూమి పట్ల మమకారం లేని వారు. ప్రధానంగా బ్రిటన్ దురాక్రమణదారులు మన దేశంపై పెత్తనం చెలాయించిన కాలంలో ఈ ప్రకృతి పరిరక్షణ ప్రవృత్తి క్రమంగా నశించింది. అవసరాల కోసం కాక అత్యాశతో కలపను మన దేశం నుంచి తరలించడం మొదలైంది. వృక్షాలను నరికివేయడంతోపాటు, అటవీ జంతువులను నిరంతరం హత్య చేయడం జీవన విధానంగా మారింది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో లక్షలాది వృక్షాలను నరికివేసి కలపను బ్రిటన్‌కు తరలించడం పట్ల దేశ ప్రజలు నిరసనలను తెలపడం చరిత్ర. స్వాతంత్ర్య ఉద్యమకారులు చెట్లను కౌగిలించుకొని 'హత్యాకాండ'ను ఆపడానికి యత్నించడం చరిత్ర. ఈ అటవీ హననం కారణంగా వనచర జంతుజాతులు అంతరించాయి. గడ్డి దొరకని ఆవులు, పాడిపశువులు ఆకలితో అలమటించాయి, వధ్యశాలకు తరలిపోయాయి. అడవుల్లో లభించే పచ్చని ఆకులు, ఆవుపేడ అనాదిగా వ్యవసాయ భూమికి ఆహారం! అడవులు, ఆవులు చాలావరకూ అంతరించిపోవడంతో సహజమైన ఎరువులు దొరకని వ్యవసాయ భూమి నిర్జీవ క్షేత్రంగా మారింది. రసాయన విషాలు కలిసిన కృత్రిమ ఎరువుల వాడకం వల్ల భూమి ఉపరితలం, భూగర్భ జలం, మానవుల, జంతువుల ఆహారం కలుషితమై పోయాయి, పోతున్నాయి. పుడమిని పరిశుభ్రం చేయగలిగిన నీరు స్వచ్ఛతను కోల్పోయి విషద్రవంగా మారిపోయింది. పారిశ్రామిక వాటికల కోసం లక్షల ఎకరాల అడవులు విధ్వంసమయ్యాయి, నదుల నీరు తాగడానికి మాత్రమే కాదు, తాకడానికి సైతం పనికిరాని ప్రాకృతిక వైపరీత్యానికి గురికావడానికి కారణం అడవుల విధ్వంసం. సుగంధాన్ని పంచ ఎర్రచందనం వృక్షాలు నేలకొరిగిపోయాయి, కలపగా మారి విదేశాలకు తరలిపోయాయి. పులుల చర్మాలు, గోళ్లు, ఏనుగుల దంతాలు చైనా మందుల ఉత్పత్తి కేంద్రాలకు చేరిపోయాయి..

కాశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్

నలుగురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని కుల్గామ్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. జవాన్లు జరిపిన కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఘటన వివరాల్లోకి వెళితే ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారంతో బలగాలు ఉదయం పూట నుంచి కా÷-డ్గ÷న్ సర్చ్ నిర్వహించారు. ఓ ఇంటిలో దాక్కున్న ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించారు. బలగాలు ఎదురుకాల్పులు జరిపిన తరువాత ఇంటి నుంచి కాల్పులు ఆగిపోయాయి. జవాన్లు వెళ్లి చూడగా నలుగురు ఉగ్రవాదులు మృతి చెంది ఉన్నారు. మిగితా తీవ్రవాదుల కోసం బలగాలు గాలిస్తుండగా మరో ఇంటి నుంచి కాల్పులు ప్రారంభమయ్యాయి. అక్కడ ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయి.

కరోనాతో కాంగ్రెస్ నేత మృతి

అహ్మదాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌తో పోరాడిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేటర్ బద్రుద్దీన్ షేక్ ఆదివారం కన్ను మూశారు. అతనికి కరోనా సోకడంతో ఎనిమిది రోజుల క్రితం అహ్మదాబాద్‌లోని ఎస్‌వీపీ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఆయన మరణించారు. అతను పేద ప్రజలకు సహాయం చేసే క్రమంలో వైరస్ బారిన పడ్డాడరని గుజరాత్ కాంగ్రెస్ నాయకుడు శక్తిసిన్హ్ గోహిల్ పేర్కొన్నారు. అతని మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొంటూ ట్విటర్ వేదికగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటూ స్థానిక అధికారులకు సహకరించాలని కోరారు. కాగా భారత్‌లో ఇప్పటివరకు కరోనా పాజిటివ్ కేసులు 26,917కు, మరణాల సంఖ్య 826కు చేరిందని ఆరోగ్య శాఖ ఆదివారం ప్రకటించింది.

మహిళపై సామూహిలక అత్యాచారం

ముగ్గురు దుండగుల అరెస్ట్

జైపూర్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): రాజస్థాన్‌లో దారుణం జరిగింది. సవాయ్ మాధోపూర్ జిల్లాలోని బటోడా పట్టణంలో ఒక మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. పట్టణంలోని ఓ పాఠశాలలోకి మహిళను లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యప్తు చేపట్టారు. బాధితురాలికి వైద్యపరీక్షలు చేయించామని, నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

పంజగుట్ట శ్మశాన వాటికకు ప్రత్యామ్నాయ స్థలం

రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన తలసాని

హైదరాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): రోడ్డు విస్తరణలో భాగంగా స్థలం కోల్పోతున్న పంజాగుట్ట స్మశాన వాటికకు ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పశుసంవర్ధశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం పంజాగుట్ట స్మశాన వాటికను మేయర్ బొంతు రామ్మోహన్‌తో కలిసి సందర్శించారు. ముందుగా మాసాబ్‌టాంక్ లోని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఖైరతాబాద్ గంగపుత్ర సంఘం కమిటీ సభ్యులు మంగళపల్లి రాజు, మహేందర్, నాగేశ్ తదతరులు మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌కు వినతిపత్రాన్నిఅందజేశారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్లు విస్తరణలో స్థలాన్నికోల్పోతున్న తమకు జీహెచ్ఎంసి అధికారులు ప్రత్యామ్నాయంగా 3వేల గజాల స్థలం , నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారని, కానీ మాకు న్యాయం చేయకుండానే నిర్మాణ పనులు అధికారులు చేపట్టారని మంత్రికి వివరించారు. దీని పై స్పందించిన మంత్రి తలసాని వెంటనే పంజాగుట్ట స్మశాన వాటికను సందర్శించి 17 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. అదే విధంగా ప్రధాన రహదారిపై జరుగుతున్న బీటీ రోడ్డుపనులను సైతం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ కవితారెడ్డికూడా ఉన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా నగరలోని విద్యానగర్‌లోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ డా. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ... లాక్‌డౌన్ నేపథ్యంలో రాష్ట్రంలో రక్త నిల్వల కొరత ఏర్పడిందన్నారు. రక్తదానం చేసేందుకు వైద్యులు, సిబ్బంది ముందుకొచ్చారన్నారు. పశు సంవర్ధకశాఖ ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. పశువైద్యం, పశుగ్రాసం విషయంలో సిబ్బంది చురుగ్గా పనిచేస్తున్నారన్నారని మంత్రి పేర్కొన్నారు.

తమిళనాడు సరిహద్దులో గోడ

–కరోనా విజృంభణతో తమిళనాడునిర్ణయం

చిత్తూరు,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): తమిళనాడు అధికారులు రాష్ట్ర సరిహద్దులో గోడ కట్టారు. పలమనేరు– గుడియాతం రోడ్డుపై సైనిగుంట దగ్గర ఇటుకలతో రోడ్డును మూసివేశారు. 3 అడుగుల వెడల్పు..4 అడుగుల ఎత్తుతో గోడ కట్టారు. ఏపీలో కరోనా కేసులు పెరుగుతుండడంతో తమిళనాడు సరిహద్దును మూసేసింది. దీంతో నిత్యావసర సరుకుల లారీల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ రమదారి ద్వారా రాకపోకలు నిలిచిపోయాయి. ఆంధ్రా , తమిలనాడు సరిహద్దులు మూసుకుపోయాయి.

చిత్తూరు,వేలూరు మధ్య సరిహద్దుల్లో సిమెంట్‌తో గోడ కట్టేసిన తమిళనాడు అధికారులు

కరోనా గుణపాఠాలను అధ్యయనం చేయాలి

హైదరాబాద్, ఏప్రిల్ 27:మహమ్మారులు ఇప్పుడూ అప్పుడూ ఎప్పుడైనా భయానక విపత్తులే కావడంతో ఇవి సంభవించినప్పు డల్లా మానవాళికి గుణపాఠాలు నేర్పుతూనే ఉన్నాయి. గతంతో పోలిస్తే లేదా గతంలో సంభవించిన విపత్తులతో పోలిస్తే కరోనా ప్రపంచానికి మరువలేని గునపాఠం నేర్పింది. ప్రకృతి విధ్వంసం చేయడం, విపరీతంగా జనాభాను పెంచడం, విచ్చలవిడిగా ఏదిపడితే అది చేయడం తగదని గట్టిగానే చెప్పింది. ప్రధానంగా పర్యావరణ విధ్వంసం ఎంతటికి దారితీసిందో తెలియచేసింది. కరోనా అనంతర చర్యల్లో ఇప్పుడు మనం నేర్చుకున్న గుణపాఠాలను ఆచరించాలి. ప్రకృతిని కాపాడుకోవడంతో పాటు, దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. చైనా,భారత్ తదితర దేశాలు జనాభా నియంత్రణ చేసుకోవాలి. ప్రత్యేకించి మనదేశం ఈ దిశగా ఇప్పుడు ఆలోచన చేయాలి. మన వనరులు, మన వస్తూత్పత్తి ఎంతమేరకు ఉందో ఆ మేరకు జనాభాను గణించుకుని అంతకుమించి జనాభాకు అవకాశం లేకుండా కఠిన నియంత్రణ చర్యలు పాటించాలి. అలా ఓ పాతికేళ్లు పాటిస్తే తప్ప భారత జనాభా కంట్రోల్ కాదు. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి గతంలో సంభవించిన విపత్తులకు భిన్నంగా ప్రపంచాన్ని కుదిపేసింది. భూకంపం లేదా తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే నష్టం తక్కువే గాకుండా మళ్లీ కోలుకునే అవకాశం ఉంటుంది. అయితే హఠాత్తుగా వచ్చి, అనూహ్యంగా ప్రబలిపోయిన ఈ భయంకర అంటువ్యాధిని చురుగ్గా కట్టడి చేయగల శక్తి ప్రపంచంలోని ఏ దేశానికి లేదని రుజువయ్యింది. అంతెందుకు ఎంతమందికి ఈ వైరస్ సోకిందో కనుక్కోవడానికి ఇప్పటికీ మనవద్ద కిట్లు లేవంటే ఎంతటి దౌర్భాగ్యంలో ప్రపంచ దేశాలు ఉన్నాయో ఆలోచన చేయాలి. సంక్షోభ తీవ్రత అర్థమైన తరువాత కూడా మన స్పందన అందుకు అనుగుణంగానూ లేదు. జనాలను కంట్రోల్ చేయడం చేతకాక మనం లాక్‌డౌన్ విధించుకున్నాం. ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందడం వల్ల విపరీతంగా జనాభా ఉన్న భారత్ భారీ మూల్యం చెల్లించుకునే దశలో ఉంది. అందుకే కరోనా మహమ్మారి అంతమయ్యేదెన్నడు?.. ప్రస్తుతం ప్రపంచం ముందున్న అతిపెద్ద ప్రశ్న ఇది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్ఏషణలు ఇస్తున్నారు. రోజువారీ కేసుల నమోదు, మరణాలు, కోలుకుంటున్నవారి సంఖ్య, వైరస్ వ్యాప్తి రేటు, లాక్‌డౌన్ ఆంక్షలు, ఇతర పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఆయా దేశాల్లో ఎప్పుడు వైరస్ అంతమవుతుందన్నదానిపై ఎవరికివారు అంచనాలు రూపొందిస్తున్నారు. కొన్ని అంచనాల ప్రకారం..భారత్ మే 21 నాటికి గ్రీన్‌జోన్‌లోకి ప్రవేశించనుందం టున్నారు. కరోనా విలయతాండవం చేస్తున్న అగ్రరాజ్యం అమెరికాలో వచ్చే నెల 11 నాటికి కొత్త కేసుల నమోదు 97శాతం తగ్గిపోతుందని అంచనా వేశారు. 14వ శతాబ్దిలో ప్లేగు వ్యాధి ఐరోపా, ఆసియాలలో మరణ మృదంగాన్ని మోగించింది. అసంఖ్యాక ప్రజలను బలిగొన్నది. బతికి బయటపడిన వారిని మహాయాతనలకు గురి చేసింది. అప్పుడు కూడా ప్రజలు దూరం పాటించక తప్పలేదు. వ్యాధి సోరకిన వారిని దూరంగానే పెట్టాల్సి వచ్చింది. ప్లేగు నిరోధక విధానాలు వర్గపక్షపాతానికి తార్కాణంగా నిలిచాయి. దీంతో అనేకమంది పేదలే ఈ వ్యాధికి బలయ్యారు. నగరంలోని మురికివాడల నివాసులు ప్లేగు వ్యాధికి భారీ మూల్యం చెల్లించుకున్నారు. కరోనా సంక్షోభ వేళ కూడా మన దేశంలో సాధారణ ప్రజలే సతమతమవుతున్నారు. వారే తిండీతిప్పలకు లోనవుతున్నారు. పేద, మధ్య తరగతి రానున్న కాలంలో పపిత్కర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కోట్లాది మంది ప్రజలు ఉన్నా నిరుద్యోగం వెంటాడుతోంది. దుర్బల జీవితాలను గడుపుతున్న శ్రామిక జనావళి అపారంగా నష్టపోయింది. అసంఖ్యాక ప్రజలు హృదయ విదారకంగా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ దశలో కరోనాను ఎదుర్కోవడంలో భారత ప్రభుత్వం లాక్‌డౌన్‌తో ప్రజలను ఇళ్లకే పరిమితం చేయడం ద్వారా కట్టడి చేస్తున్నారు. అయితే తదనంతర పరిస్థితులు దారుణంగా ఉంటాయని అప్పుడే మనకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. కరోనా కట్టడికి లాక్‌డౌన్ తప్పనిసరి. అయితే దాని అమలుకు ముందుగా పటిష్ఠ ప్రణాళిక నొకదాన్ని ఎందుకు రూపొందించలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. తదనంతర పరిణామాలపై ప్రణాళిక ఏమిటన్న చర్చ సాగుతోంది. ఈదశలో ఆహారధాన్యాలు సరసమైన ధలరకు పేదలకు చేరాలి. అలాగే ప్ఉరజలకు చ ఏతినిండా పని కల్పించాలి. అలాగే జనాభా నియంత్రణపై ప్రదనాంగా కఠిననిర్ణయాలు తీసుకోవాల్సిందే. ఈ అనుభవంతో మన దేశం భారీ జనవిస్ఫోటాన్ని భరించ దని తేలిపోయింది. రాజకీయాలకు, మతాలకు అతీతంగా జనాభా నియంత్రణ ద్వారా మనలను మనం స్వయం సమృద్ధి దిశగా అభివృద్ధి చేసుకోవాలి. మన ఆర్థిక వ్యవస్థ వలసవచ్చిన గ్రామీణ శ్రామికులపై ఆధారపడివున్నది. వలస కార్మికులు తమ స్వస్థలాలకు తిరిగి వెళ్ళేందుకు చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే ఎంతమంది పేదలు నిత్యకూలీలుగా ఉన్నారో గ్రహించాలి. వలసకూలీలను ముందే స్వస్థలాలకు పంపి ఉండాల్సింది. అలా జరిగివున్నట్టయితే మన నగరాలలోని లక్షలాది వలస కార్మికులు అందుబాటులో ఉన్న రైళ్ళు, బస్సుల ద్వారా లాక్‌డౌన్ అమలులోకి వచ్చేలోగా తమ స్వస్థలాలకు వెళ్ళిపోయేవారు. పట్టణ, మధ్యతరగతి ప్రజలు చాలా మందికి ప్రభుత్వ ప్రమేయం లేకుండా భద్రమైన జీవనం ఉంది. అయితే కోట్లాది వలసకూలీలకు అలాంటి జీవన భద్రత లేదు. ఈ తరుణంలో ప్రతి ఒక్కరి జీవితానికి భద్రత కలింగించేలా.. ఎంతమందికి అలా కలిగించగలమో లెక్కలు వేసుకుని జనా బాను అంతకు నియంత్రించుకోవడం భారత్ ముందున్న తక్షణ ఆవశ్యకం.

తడిసిన ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

యాదాద్రి భువనగిరి, ఏప్రిల్27: రైతాంగాం ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన పని లేకుండా తడిసిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.అందుకు సంబంధించి రైస్ మిల్లర్లతో అధికారులు సంప్రదింపులు కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. తాజాగా కురిసిన వర్షాలకు కళ్ళల్లో ధాన్యం తడిసిందన్న సమాచారంతో బోనగిరి–యాదాద్రి జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనితా రాంచంద్రన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి,డాక్టర్ గాధారి కిశోర్ కుమార్,చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశం అనంతరం మంత్రి మీడియా తో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఉమ్మడి నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. బోనగిరి–యాదాద్రి జిల్లాలో ఇప్పటి వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 278 కొనుగోలు కేంద్రాలలో లక్ష మెట్రిక్ టన్నుల పై చిలుకు ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. అదే విదంగా 692 మంది రైతులకు ఇప్పటికే 7 కోట్ల 62 లక్షల రూపాయలు చెల్లింపులు జరిగాయాన్నారు.మొత్తం 278 కొనుగోలు కేంద్రాలకు గాను 99 చోట్ల ఐ కే పి కేంద్రాలు ప్రారంభించగా 179 చోట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఈ కొనుగోళ్లు జరిగినట్లు ఆయన వెల్లడించారు.గన్ని బ్యాగుల అంశాన్ని ఆయన ప్రస్తావిస్తూ సరిపడ బ్యాగుల లభ్యత ఉందన్నారు. కరోనా వైరస్ పై జరుపుతున్న యుద్ధంలో ప్రతి ఒక్కరూ లాక్ డౌన్ ను అమలు పర్చాల్సిందేనని పేర్కొన్నారు.

కొత్త ఉద్యోగాలు చేపట్టబోమన్న హర్యానా

హైదరాబాద్,ఏప్రిల్27:కరోనా ఎఫెక్ట్‌తో హర్యానా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. లాక్‌డౌన్‌తో ఆ రాష్ట్ర ఆదాయ మార్గాలు తగ్గిపోవడంతో ఖజనా ఖాళీ అయ్యింది. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది పాటు ఎలాంటి కొత్త ఉద్యోగ నియామకాలు చేపట్టబోమని నిర్ణయించింది. ఇప్పటికే ఉద్యోగులకు డీఏ నిలిపివేసిన ప్రభుత్వం వచ్చే ఏడాది వరకు ఎలాంటి ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టకూడదని స్పష్టం చేసింది. లాక్‌డౌన్ వల్ల రాష్ట్రం ఆర్థికంగా బాగా చితికిపోయిందని..కొత్త ఉద్యోగాలు సృష్టించేంత ఆదాయ వనరులు లేకనే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అటు దేశంలోని పలు రాష్ట్రాలు కూడా ఆర్థికంగా బాగా చితికిపోయాయి. ఖజనా ఖాళీ కావడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఉన్నది.

ఢిల్లీ ఐఐటి కిట్లకు ఐసిఎంఆర్ అనుమతులు

న్యూఢిల్లీ,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): కరోనా పరీక్షలు నిర్వహించేందుకు కోట్లాది కిట్లు అవసరం కాగా...మనం విదేశాల నుంచి టెస్టింగ్ కిట్లు దిగుమతి చేసుకుంటున్నాం. ఇతర దేశాల్లో కూడా కరోనా విజృంభిస్తుండటంతో అనుకున్న స్థాయిలో దిగుమతి జరగడం లేదు. ఈ క్రమంలోనే మన దగ్గరే మేకిన్ ఇండియా స్ఫూర్తితో తక్కువ ఖర్చుతో కరోనాను నిర్ధారించే టెస్ట్ కిట్ ను ఐఐటీ ఢిల్లీ రూపొందించింది. అంతా స్వదేశీ సాంకేతికతను ఉపయోగించి కిట్ తయారు చేయడం విశేషం. ఈ కిట్లకు ఐసీఎంఆర్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా దేశంలో ఎక్కువ మందికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వీలవుతుంది. అంతేకాకుండా దీనితో తక్కువ ఖర్చులోనే కరోనా నిర్ధారణ పరీక్షలు చేయవచ్చు. ఇక ఐసీఎంఆర్ నుంచి అనుమతులు పొందిన తొలి విద్యా సంస్థ ఐఐటీ ఢిల్లీ కావడం విశేషం. ఈ కిట్ వంద శాతం కరోనాను ఖచ్చితంగా గుర్తిస్తుందని ఐసీఎంఆర్ ధృవీకరించింది.

మధుసూధన్ రెడ్డి ఆస్తుల అటాచ్‌కు అనుమతి

హైదరాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆస్తుల అటాచ్ పక్రియ చేపట్టేందుకు ఏసీబీకి ప్రభుత్వ అనుమతి తెలిపింది. రూ. 3 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్ కోసం కోర్టులో పిటిషన్ వేసేందుకు ఏసీబీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో గతంలో ఏసీబీ అధికారులు మధుసూదన్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

పాక్ సరిహద్దుల్లో సడలని ఉద్రిక్తతలు

–నిరంతరం చొరబాట్లకు పాక్ పన్నాగాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): గతకొన్ను రోజులుగా పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దాయాది పాకిస్తాన్ కరోనా లాక్‌డౌన్ వేళ కుట్రలను తీవ్రం చేస్తోంది. కరోనా ఉగ్రవాదులను దేశంలోకి చొప్పించే యత్నం చేస్తోందని ఆర్మీ ఇప్పటికే ప్రకటించింది. ఇటీవల కేంద్ర రాఓణశ్శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పలు సందర్భాల్లో సమీక్ష చేస్తూ ఎలాంటి ఘటనలు ఎదురైనా ఎదుర్కోవడానికి సైన్యం సన్నద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలలాగే పాకిస్థాన్ కూడా కరోనా వైరస్‌తో పోరాడుతున్నప్పటికీ ఈ సమయంలో కూడా అది భారత్‌పై ఉగ్రదాడులు జరపాలన్న తన ఆలోచనలను మాత్రం మార్చుకోలేదు. అంతేకాదు, కశ్మీర్‌లోకి ఉగ్రవాదులను చొప్పించడానికి సరిహద్దుల వెంబడి ఏర్పాటు చేసుకున్న 14 సైనిక స్థావరాల్లో టెర్రరిస్టుల సంఖ్యను రెట్టింపు చేసుకున్నట్లు తెలుస్తోందని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.లాంచ్‌ప్యాడ్‌లలో పాక్ మద్దతు న్న వివిధ ఉగ్రవాద సంస్థలకు చెందిన దాదాపు 450 మంది ఉగ్రవాదులున్నారు' అని ఆ అధికారి చెప్పారు. పాకిస్థాన్‌లో ఇప్పటివరకు దాదాపు12,700 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా 268మంది ఈ వైరస్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీలోని జాతీయ భద్రత వ్యూహకర్తలకు అందిన తాజా ఇంటెలిజన్స్ సమాచారం కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. అంటే కేవలం వారం పది రోజుల వ్యవధిలోనే పాకిస్థాన్ ఈ లాంచ్‌ప్యాడ్‌లలో ఉన్న ఉగ్రవాదుల సంఖ్యను రెట్టింపు చేసినట్లు అర్థమవుతోంది. గూఢచార వర్గాలనుంచి ఢిల్లీలోని జాతీయ భద్రతా వ్యూహకర్తలకు అందిన సమాచారం ప్రకారం ఈ 450 మంది ఉగ్రవాదుల్లో 244 మంది లష్కరే తోయిబాకు చెందిన వారు కాగా, జైషే మహమ్మద్‌కు చెందిన వారు 129 మంది, హిజ్బుల్ ముజాహిద్దీన్‌కు చెందిన వారు 60 మంది ఉండగా, మిగతా వారు అల్‌బదర్‌లాంటి చిన్నా చితకా ఉగ్రవాద సంస్థలకు చెందిన వారున్నారు. వీరిలో చాలా మంది పాక్ ఆక్రమిత ప్రాంతాల్లో పాక్ సైన్యం నడుపుతున్న చాలా శిబిరాల్లో తయారైన వారే. పాక్‌లో మొత్త 16 ఉగ్రవాద శిక్షణా సంస్థలు ఉండగా, వాటిలో 11 పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోనే ఉన్నాయి. మిగతా వాటిలో పాక్‌లోని పంజాబ్ రాష్ట్రంలో రెండు, ఖైబర్ ఫఖ్తూన్ ఖ్వాప్రాంతంలో మూడు శిబిరాలున్నాయి. ఈ శిక్షణా శిబిరాల్లో చాలా వాటిలో వివిధ ఉగ్రవాద సంస్థలు రిక్రూట్ చేసుకున్న వారు ఉండడాన్ని బట్టి వీటిని పాక్‌సైన్యం, గూఢచార సంస్థ ఐఎస్ఐ పర్యవేక్షిస్తున్నాయని స్పష్టమవుతోందని ఆ వర్గాలు అంటున్నాయి.

మోండా మార్కెట్‌లో సిపి పర్యటన

సామాజిక దూరం పాటించాలని హితవు

హైదరాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): కూరగాయల మార్కెట్లలో వ్యాపారులు మాస్కులు ధరించడంతో పాటు, మాస్కులు ధరించాలని నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ సూచించారు. అలాగే సామాజిక దూరం పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్‌లో వినియోగదారులు సోషల్ డిస్టెన్స్ పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ సిటీలో మోండా మర్కెట్ చాలా పెద్దది. మార్కెట్‌కు వేల సంఖ్యలో కస్టమర్లు వస్తారు. బౌతిక దూరం, కరోనాపై ప్రజలకు పూర్తి అవగాహన వచ్చిందన్నారు. ప్రతి షాపులో వినియోగదారులు, దుకాణదారులు మాస్కులు ధరించి క్రయవిక్రయాలు జరుపుతున్నారు. నగర పోలీసుల తరపు నుంచి కూడా మాస్క్‌లు ధరించని వారికి అవగాహన కల్పిస్తున్నాం. కొన్ని చోట్ల నిబంధనలు ఉల్లంఘిస్తే ÷న్ కూడా వేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా లాక్‌డౌన్ నిబంధనలు కఠినంగా పాటించి పోలీసులకు, ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరు అజాగ్రత్తగా ఉన్నా కరోనా వెంటపడుతుందన్నారు. అందువల్ల ముందు జాగ్రత్తలే మనముందున్న లక్ష్యమని గుర్తించాలన్నారు. పోలీసులు కూడా విధి న

తెలంగాణలో కరోనా నివారణ చర్యలు భేష్

పలుప్రాంతాల్లో పర్యటించి కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు

హైదరాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనా నియంత్రణ చర్యలు, లాక్‌డౌన్ పక్కాగా అమలవుతోంది. కఠిన చర్యలతో కరోనా కేసులను తగ్గించే ప్రయత్నాలు సాగుతున్నాయి. కరోనా మహమ్మారి నియంత్రణ నిమిత్తం చేపట్టిన లాక్‌డౌన్ తీరు తెన్నులపై కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం పర్యటన రెండోరోజుల పాటు నగరంలో కొనసాగింది. కేంద్ర బృందం గాంధీ ఆస్పత్రితోపాటు మెహిదీపట్నం రైతుబజార్, ఓల్డ్ మలక్‌పేటలోని కంటైన్మెంట్, నేచర్‌క్యూర్ ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో పర్యటించింది. ఆయా ప్రాంతాల్లో కోవిడ్ నివారణకు చేపట్టిన అంశాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ఆ బృందంలోని సభ్యులు తెలుసుకున్నారు. ప్రభుత్వం చర్యల పట్ల బృందంద సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. కోవిడ్‌ని కట్టడి చేయడంలో తెలంగాణ ప్రభుత్వం.. పోలీసుల చర్యలను వారు అభినందించారు. తొలిరోజు ముందుగా గచ్చీబౌలిలోని టిమ్స్‌ను సందర్శించి అక్కడ ఇవ్పాట్లను ప్రశంసించారు. లాక్‌డౌన్‌లో ప్రజలు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా పోలీసులు పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కేంద్ర బృందం సభ్యులు అన్నారు. మెహిదీపట్నంలోని రైతుబజార్‌ను సందర్శించారు. రైతుబజార్‌లో రైతులతోపాటు కొనుగోలుదారులు కూడా సోషల్ డిస్టెన్సీ పాటించడం చూసి అధికారులను అభినందించారు. అధికారుల నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందుతున్నాయని తెలుసుకున్నారు. మెహిదీపట్నంలోని కంటైన్మెంట్ ఏరియాలను సందర్శించారు. కంటైన్మెంట్ ఏరియాలలో ఉన్నవారికి నిత్యవసర వస్తువులతో పాటు నీటిసరఫరా తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అలాగే మలక్‌పేట నియోజకవర్గం పరిధి ఓల్డ్ మలక్‌పేటలో కరోనా వ్యాధి బారిన పడి కంటైన్మెంట్‌లో చికిత్స పొందుతున్న వారిని కేంద్ర బృందం ఆదివారం పరిశీలించింది. కరోనా వ్యాధిగ్రస్తులకు చేసిన ఏర్పాట్లను పరిశీలించిన స్పెషల్ అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది డిశ్చార్జ్ అయ్యారు... ఎంత మంది చికిత్స పొందుతున్నారనే అంశాలపై వైద్యులను, అధికారులను కేంద్ర బృందం ఆరా తీసింది. అమీర్‌పేట ప్రకృతి చికిత్సాలయంలోని క్వారంటైన్‌ను కేంద్ర బృందం సందర్శించింది. మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లను బృదం సభ్యులు పరిశీలించారు. క్వారంటైన్‌లో కల్పించిన సదుపాయాలు, అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. క్వారంటైన్‌కు వచ్చే వారికి అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వైద్యం కోసం వచ్చే వారికి ఇచ్చినట్లుగానే ఆహారం, లంగ్స్‌లో ఏర్పడే ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా ఉపశమనం కలిగేలా ప్రత్యేకంగా తయారు చేసిన కషాయాన్ని అందిస్తున్నామని కేంద్ర బృందానికి వివరించారు. మెట్టుగూడలోని కంటైన్మెంట్ జోన్‌ను కేంద్ర బృందంతోపాటు జీహెచ్ఎంసీ అధికారులు కూడా సందర్శించారు. స్థానికులకు నిత్యావసర సరుకులతో పాటు ఇతర సామగ్రి అందుతున్నాయా.. లేదా అని నిశితంగా పరిశీలించారు. నివారం రాత్రి పాతబస్తీలో పర్యటించింది. పాతబస్తీలోని పరిస్థితులను నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్, నగర ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ అనిల్‌కుమార్, నగర ట్రాఫిక్ డీసీపీ కె.బాబురావు తదితరులు కేంద్ర ప్రతినిధి బృందానికి వివరించారు.

వసలకూలీలపై సత్వర నిర్ణయం తీసుకోవాలి

రవాణా సదుపాయంతో వారిని స్వగ్రామాలకు తరలించాలి లేకుంటే సంక్షోభం మరింత తీవ్రం కాగలదు

న్యూఢిల్లీ,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): కాయకష్టంపై ఆధారపడిన అభాగ్యులు లాక్‌డౌన్‌తో ఒక్కసారిగా ఉపాధిని కోల్పోయారు. పనిలేకపోతే ఆదాయముండదు కనుక వివిధ నగరాల్లో ఉన్న వారంతా ఇప్పుడు తమ స్వరాష్ట్రాలకు, స్వగ్రామాలకు వెళ్లేలా చూడాలిన కోరుతున్నారు. ఆదాయం లేకుండా జీవించడమెలా అన్నది ఇప్పుడు వారిని వేధిస్తోంది. లాక్‌డౌన్ కారణంగా ఇలాంటి వారిలో సగం మందికి సాయం అందడం లేదు. అందుకే స్వగ్రామాలకు వెళ్ళిపోయేందుకు వారు నిర్ణయించుకున్నారు. అక్కడ ఉపాధి లభించక పోయినా సొంతూర్లో ఎలాగో నెట్టుకురాగలమన్న ధీమా ఉంటుంది. శ్రామిక జనావాళి శ్రేయస్సును విస్మరించారన్న విమర్శలు వస్తున్నాయి. గోడౌన్లలో దాచిని ధాన్యన్ని విడుదల చేసి పేదలను ఆదుకోవాలని వామపక్షాలు కోరుతున్నాయి. పేదల బాగోగులను ఉపేక్షించడంపై లెఫ్ట్ పార్టీల నేతలు మండిపడు తున్నారు.నిజానికి, వందల కిలో మీటర్ల దూరంలో వున్న స్వగ్రామాలకు నడిచివెళ్ళుతున్న వలసకూలీలపై పోలీసుల దౌర్జన్యాలు చేస్తున్నారే తప్ప మానవతా దృక్పథంతో వ్యవహరించడం లేదు. దీంతో వారు మానసికంగా కూడా తీరని క్షోభకు గురవుతున్నారు.లాక్‌డౌన్ అమలులోకి వచ్చిన తరువాత ఉత్తరాఖండ్ లోని గుజరాతీ యాత్రికులు స్వరాష్ట్రానికి తిరిగివచ్చేందుకు లగ్జరీ బస్సులు సమకూర్చారు. అలాగే భారతదేశపు కోచింగ్ క్యాపిటల్ కోట నుంచి మధ్యతరగతి కుటుంబాల పిల్లలను ఉత్తరప్రదేశ్, బిహార్‌లోని స్వస్థలాలకు పంపించేందుకు కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. మరి వలస కూలీలకు ఇటువంటి ప్రయాణ ఏర్పాట్లు ఎందుకు చేయలేదు? నగరాలలోని వలసకూలీలు సుదూర స్వరాష్ట్రాలలోని స్వస్థలాలకు

వెళ్ళేందుకు ప్రత్యేక రైళ్ళ నేర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగా అభ్యర్థించినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ ఈ విషయమై తగు చర్యలు చేపడుతున్న సూచనలు కన్పించడం లేదు.

ఈ పరిస్థితి ఇలాగే కొనసగితే మహారాష్ట్రలోని బాంద్రా ఘటనలు పునరావృతం కాగలవు. అందువల్ల ప్రభుత్వాలు సత్వరంగా ముందు కూలీలను వారు కోరుకున్న స్వగ్రామాలకు తరలించాలి.

మహబూబాబాద్‌లో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మాస్కులతో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపి మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్

కోట్లాదిమందికి ఆదర్శ నేత సిఎం కెసిఆర్

తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చిన నేత

పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): ఒంటరి పోరాటంతో బయలుదేరి తెలంగాణ సాధించిన కెసిఆర్ ఇవాళ కోట్లాది మందికి ఆదర్శననేతగా నిలిచారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఏ లక్ష్య సాధన కోసం టిఆర్ఎస్ ఆవిర్భవించిందో ఆ లక్ష్య సాధన కోసం వడివడిగా పయనిస్తూ తెలంగాణను అగ్రభాగానా నిలిపిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, మానుకోట వాసులకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని, ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు జిల్లాలోనే ఉండి, మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు, ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు ఏ లక్ష్యం కోసం 20 ఏళ్ల క్రితం ఒంటరి చేతులతో ఉద్యమం మొదలుపెట్టి ఈ రోజు కోట్లాది మంది ఆదరాభిమానాలు, యోగ క్షేమాలు చూస్తూ, ఇన్నేళ్లు పూర్తి చేసుకున్న ఈ రోజు గొప్ప దినం అన్నారు. ఆయన కలలు కన్న నీటి కోసం నేడు కాళేశ్వరం ద్వారా అసాధ్యాన్ని మూడేళ్లలో సుసాధ్యం చేసి తెలంగాణను కోటి ఎకరాల మాగాణ చేస్తూ, ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడి పోసే విధంగా చేయడం ఆ మహానాయకుడు కేసిఆర్ వల్లే సాధ్యమైందన్నారు. అలాంటి నాయకుడి నాయకత్వంలో పనిచేయడం నిజంగా అదృష్టం అన్నారు. ఉద్యమ సారథిగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించే కేసిఆర్ సిఎంగా రెండోసారి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రం నలుమూలల గురించి తెలిసిన వ్యక్తి, ప్రతి అంగుళం తెలిసిన వ్యక్తి, ప్రతి పేదవాడి కష్టం తెలిసిన వ్యక్తి సిఎంగా ఉండడం వల్లే నేడు తెలంగాణ ప్లలెలు సుభిక్షంగా ఉన్నాయి, తెలంగాణ ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. దేశం అబ్బురపడే విధంగా కేసిఆర్ తన నాయకత్వంలో పరిపాలనా సంస్కరణలు, సామాన్యునికి అందుబాటులో సంక్షేమాన్ని తీసుకొచ్చారు. ఉద్యమం జరుగుతున్నప్పుడు తెలంగాణ వస్తే చిమ్మచీకట్లు వస్తాయంటే...తెలంగాణ వచ్చాక 24 గంటల కరెంటు , రైతులకు ఉచిత విద్యుత్, ఒక్క పంట కూడా సరిగా పండని ప్రాంతం, చినుకు కోసం, వర్షం కోసం ఆకాశం వైపు చూసిన సందర్భం నుంచి నీళ్లు ఆపండని క్యాబినెట్ లో అడిగు వరకు తీసుకొచ్చిన నాయకుడు సిఎం కేసిఆర్ అని అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలి, సుభిక్షంగా ఉండాలని కోరుకుని అందుకోసం పనిచేస్తూ దానిని సకారం చేస్తున్న నాయకుడు మనకు సిఎం కావడం నిజంగా తెలంగాణ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాను. రైతు సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నేడు తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతూ తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రం చేస్తున్న సందర్భంలో మరోసారి పార్టీ నేతలకు, కార్యకర్తలకు, ప్రజలకు తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ శ్రీమతి మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యంలో తాలు, రాళ్లు మూమూలే

అయినంత మాత్రాన రైతులను ఇబ్బంది పెట్టొద్దు

మిల్లర్లతో చర్చించిన మంత్రి శ్రీనివాసగౌడ్

మహబూబ్‌నగర్,ఏప్రిల్27 (ఆర్ఎన్ఎ): రైతులు ఎండనక వనానక పండించిన పంటలు రైస్ మిల్లర్ల వద్దకు తరలించేటప్పుడు వరి ధాన్యంలో రాళ్లు, తాలు ఉండటం సహజమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

అయినంత మాత్రాన రైతులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో మంత్రి సమావేశం అయి ధాన్యం సేకరణపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా, పంట రుణాలు మాఫి వంటి ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టింది. తెలంగాణలో పంటలు సమృద్ధిగా పండేందుకు ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి పంటలకు నీళ్లను తెస్తున్నామని తెలిపారు. రైస్ మిల్లర్లు దాని పైన దృష్టి పెట్టి ధాన్యాన్ని వెనక్కి పంపడం సరికాదని మంత్రి అన్నారు. తెలంగాణలో ఇప్పుడు రైతు వద్దకే వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం వరి కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. కొనుగోలు సెంటర్లనుంచి ధాన్యాన్ని రైస్ మిల్స్‌కు తరలించడానికి లారీ డ్రైవర్లు ఎక్కువ డబ్బులను అడుగుతున్నారు. రైతుల వద్ద ఎక్కువ డబ్బులు వసూలు చేయవద్దని మంత్రి ఆదేశించారు. రైతులు ఆందోళన చెందకుండా జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు చూసుకోవాలన్నారు. వరి ధాన్యం మిల్లులు వద్ద సకాలంలో దించేలా చూడాలని, హమాలీలను పెద్ద మొత్తంలో నియమించుకుని ధాన్యాన్ని అన్‌లోడ్ చేయించాలని మిల్లర్లను కోరారు.

అగ్రికల్చర్ ఆఫీసర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి రైస్ మిల్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, గ్రామ పంచాయతీల వద్ద రైతులకు, మిల్లర్లకు జిల్లా కమిటీ సభ్యుల వివరాలతో ఒక బ్యానర్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాకు వచ్చే దారిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద బందోబస్తును ఏర్పాటు చేయాలని, భూత్పురు, ధర్మపుర్, జడ్చేర్ల, హన్వాడ వద్ద చెక్ పోస్టులను పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి జిల్లాలోకి ఇతర జిల్లాల వారు రాకుండా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, మునిసిపల్ చైర్మన్ కేసి నర్సిములు, ఆర్డీఓ శ్రీనివాసులు, మునిసిపల్ కమిషనర్ సురేందర్, డిఎస్ఓ ప్రియదర్శిని, ఆర్టిఓ, అగ్రికల్చరల్ ఆఫీసర్లు, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట లాక్‌డౌన్‌తో కరోనా విస్తరణను అడ్డుకున్నాం

ప్రజలు ఎవరూ ఇల్లను వదిలి రోడ్లపైకి రావద్దు: ఎస్పీ

నిర్మల్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ పటిష్టంగా అమలు చేయడం వల్లే జిల్లాలో కరోనావైరస్ వ్యాప్తిని అరికట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ శశిధర్‌రావు తెలిపారు. మే 7వ తేదీ వరకు నిర్మల్ జిల్లాలో ఎలాంటి సడలింపులు ఉండవని తెలిపారు. నిర్మల్ జిల్లా ప్రజల సహకారంతోనే లాక్‌డౌన్ పటిష్ఠంగా అమలు చేయగలిగామని, ఇక ముందు కూడా ప్రజలు ఇదేవిధంగా సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటించినప్పుడే కరోనా వైరస్ కమ్యునిటీ స్ప్రెడ్‌ను ఆపగలుగు తామని వెల్లడించారు. ఈ మేరకు ఆయన పట్టణంలో తిరుగుతూ ప్రజలు రోడ్లపైకి రావద్దని కోరారు. ఇల్లలోనే ఉండాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అత్యవసరాలకు

మాత్రమే అనుమతి ఉందని, రాత్రిపూట పూర్తిస్థాయిలో కర్ఫ్యూ కొనసాగుతుందని తెలిపారు. కంటైన్మెంట్ ప్రాంతంలో ఇప్పటి వరకు ఉన్న విధంగా ఆంక్షలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, ప్రజలు అనవసరంగా రోడ్లపైకి వస్తే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. జిల్లాను కరోనా ఫ్రీ జిలాగా ప్రకటించే వరకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ సీఐ జాన్‌దివాకర్, రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరోనా వైరస్‌వ్యాప్తి నియంత్రణ చర్యల్లో

వివిధ ప్రభుత్వశాఖలు, సంస్థలతో సమన్వయం

బహుముఖవ్యూహంతో ముందుకుసాగుతున్న కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు

కరీంనగర్, ఏప్రిల్ 27: కరోనా వైరస్‌వ్యాప్తి నిరోధకచర్యల్లో భాగంగా వివిధ ప్రభుత్వశాఖలు,స్వచ్ఛందసేవాసంస్థలతో సమన్వయం కొనసాగిస్తూ కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు బహుముఖవ్యూహంతో ముందుకుసాగుతున్నారు. వైరస్‌వ్యాప్తికి కారమయ్యే వాటిపై దృష్టి కేంద్రీకరించడం, ప్రతి ఒక్కరూ సామాజికదూరం పాటించడం, జాగ్రత్తలు, వైద్యుల సలహాలు,సూచనలను పాటించేలా చర్యలు, మరోపక్క అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూనే లాక్‌డౌన్, కర్ఫ్యూలను పగడ్భందీగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు బహుముఖవ్యూహంతో ముందుకుసాగుతుండటంతో వ్యాప్తి నియంత్రణలోకి వచ్చిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. గత 15రోజుల నుండి ఏఒక్క పాటిజివ్ కేసు అవకపోవడం విదితమే.

చెక్‌పోస్టుల వద్ద పగడ్భందీగా తనిఖీలు థర్మల్‌స్కానర్లతో స్క్రీనింగ్‌టెస్టులు

కరోనా వైరస్‌వ్యాప్తి నియంత్రణ చర్యల్లో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారు. కంటైన్మెంట్ ప్రాంతాలుగా ప్రకటించిన ప్రాంతాల్లోని వారు బయటకు వెళ్ళకుండా వివిధ రకాలుగా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి సదరు ప్రాంతాల్లోని ప్రజలకు కావాల్సిన నిత్యావసర వస్తువుల పంపిణి కార్యక్రమాల సందర్భంగా సంబంధితశాఖలకు చెందిన అధికారులకు తమవంతు సంపూర్ణ సహకారం అందించారు. శాంతిభద్రతల పరిరక్షణ విధులకు మాత్రమే పరిమితం కాదంటూ అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భాలలో పోలీసువాహనాల్లోనే ఇబ్బందులు ఎదుర్కొన్నవారిని మానవతాహృదయంతో స్పందించి సేవలందించిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. లాక్‌డౌన్, కర్ఫ్యూలను పగడ్భందీగా అమలుచేయడంతోపాటు ఇతర ప్రాంతాల నుండి జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టుల వద్ద క్షుణ్ణంగా పరిశీలించడం, థర్మల్‌స్కానర్లతో స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నారు. అకారణంగా రోడ్లపైకి వచ్చే వాహనాలను సీజ్‌చేస్తుండటంతో వాహనాల సంచారం తగ్గి, ప్రజలు స్వీయనిర్భంధానికి పరిమితం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. రెండవ విడత లాక్‌డౌన్ అమలులో మరింత కఠినంగా, పగడ్భందీగా వివిధ రకాల చర్యలను అమలు చేస్తున్నారు.

పగడ్భందీచర్యలతో ఉపశమనం పొందుతున్న ప్రజలు

వివిధ ప్రభుత్వశాఖలు, స్వచ్ఛందసేవాసంస్థలతో సమన్వయం కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చర్యలు తీసుకుంటున్నారు. లాక్‌డౌన్,కూర్ఫ్యూ, హోంక్వారంటైన్‌లను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కేసులను నమోదుచేస్తున్న విషయం విదితమే. ఇండోనేషియన్ల పర్యటన పై దృష్టికేంద్రీకరించి వారిని అదుపులోకి తీసుకున్న తర్వాత కరోనా పాజిటివ్ కేసులు వెలుగులోకి వచ్చాయి. సత్వరం స్పందించిన జిల్లా యంత్రాంగం వైరస్‌వ్యాప్తి చెందకుండా పలు ప్రాంతాలను కంటైన్మెంట్‌లుగా విభజించి పటిష్ట చర్యలు తీసుకున్నారు. గత 15రోజుల నుండి ఒక్కపాజిటివ్‌కేసుకూడా నమోదుకాకపోవడంతో ప్రజలు కొంత ఊపిరిపీల్చుకుంటు ఉపశమనం పొందుతున్నారు. ఇలాంటి చర్యలు మరికొన్ని రోజులు కొనసాగిస్తే తప్ప పరిస్థితిపూర్తిగా అదుపులోకి రాదనే విషయాన్ని గుర్తించి అన్నివర్గాలకు చెందిన ప్రజలు పోలీసుల తీసుకుంటున్న చర్యలకు తమవంతు సహకారం అందిస్తున్నారు.

టెక్నాలజీ వినియోగంతో ముందుకుసాగుతూ సత్ఫలితాలను సాధిస్తున్నారు

లాక్‌డౌన్,కర్ఫ్యూల అమలును ఎప్పటికప్పుడూ పరిశీలిస్తూ ఉల్లంఘనలకు పాల్పడే అవకాశాలుఎక్కడకనిపించినా గుర్తించేందుకు డ్రోన్‌కెమెరాలను వినిగించడం, కమాండ్‌కంట్రోల్ వాహనంతో ప్రజలకు తగునూచనలు, హెచ్చరికలను జారీచేస్తున్నారు. కమాండ్‌కంట్రోల్ వాహనంలోని కెమెరాలు 360డిగ్రీలలో తిరుగుతూ పరిస్థితులను ఎప్పటకప్పుడూ అంచనావేయడంతోపాటు ఉల్లఘనలకు పాల్పడేవారి దృశ్యాలు నిక్షిప్తం కాబడుతుండటంతో నిర్ణీతసమాయాల్లో మినహా మిగతా సమయాల్లో బయటకు వచ్చేందుకు సాహసించడంలేదు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి విధినిర్వాహణలో ఉన్నపోలీసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చేపడుతున్న చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు విరామం అంటూ ఎరుగకుండా కమీషనరేట్‌వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. విధినిర్వాహణలో కొంతసమయం విరామం పొందడంతోపాటు భోజనాలు చేసేందుకు గతకొన్నిరోజుల నుండి వినియోగంలోలేని సబ్-కంట్రోల్‌రూంలను ఆధునీకరించిన విషయం విదితమే.

భవిష్యత్‌లో అన్నివర్గాల ప్రజలు ఇదేస్ఫూర్తిని కొనసాగిస్తూ పోలీసులకు తమవంతు సహకారం అందించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. లాక్‌డౌన్ అమలుతో నేరాలుకూడా నియంత్రణలోకి వచ్చాయని పేర్కొన్నారు. పోలీసులు తీసుకుంటున్న చర్యల్లో తాముకూడా భాగస్వాములవుతామంటూ ముందుకువచ్చి సేవలందిస్తున్న వాలంటీర్లను అభినందించారు.

కరోనాపై వినూత్న పద్ధతిలో ప్రజలకు అవగాహన

నిర్మల్ , ఏప్రిల్ 27: ప్రపంచ వ్యాప్తంగా కరోనావైరస్ రోజురోజుకు భయంకరమైన పరిస్థితుల్లో విజృంభిస్తుండటంతో ప్రజలకు అర్థమవ్వాలనే ఉద్దేశంతో నిర్మల్ జిల్లా పోలీసులు సరికొత్త పద్ధతిలో ప్రచారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ.సి.శశిధర్ రాజు ఆదేశాలమేరకు నిర్మల్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిర్మల్ డిఎస్పీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరోనా వైరస్ హెల్మెట్ దరించడంతో పాటు కరోనవ్యాధి ఆకారం మాదిరిగా కలిగిన వేషధారణలతో ప్రజలకు అవగాహన కలిపించారు.

ప్రతిరోజు ఊహించనిరీతిలో వ్యాధి తీవ్రత పెరుగుతున్నప్పటికి ప్రజల్లో మార్పు రాకపోవడం విచారకరమని అందుకే ప్రజలు అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ పాటించి పోలీసులకు సహకరిస్తారనే ఉద్దేశంతో వ్యాధి ఆకారంగా వినూత్న వేశాదరణతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. లాక్ డౌన్ నిబంధనలు పాటిస్తూ అత్యవసరంమైతేనే బయటకు వస్తే సామాజిక దూరం పాటిస్తూ మాస్కు ధరించాలి, ద్విచక్రవాహనంపై ఒక్కరూ, కార్లలో ఇరువురికి మాత్రమే ఉన్నాడలి అని సూచించారు.

ఎపిలో కొత్తగా మరో 80 పాజిటివ్ కేసులు

మొత్తం కేసుల సంఖ్య 1177 కు చేరిక

అత్యధికంగా విజయవాడలో కేసుల నమోదు

నలుగురు రాజ్‌భవన్ ఉద్యోగులకు కరోనా

గుంటూరు జిల్లా మంగళగిరిలో ఓ ప్రభుత్వ ఉద్యోగికి పాజిటివ్

అమరావతి,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో గత 24 గంటల్లో 6517 శాంపిల్స్‌ను పరీక్షించగా.. 80 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని రాష్ట్ర ఆరోగ్యశాఖ సోమవారం ఉదయం ప్రకటించింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 1177 కు చేరిందని తెలిపింది. వైరస్ బారినపడి రాష్ట్రంలో ఇప్పటివరకు 31 మంది మరణించారని, 235 మంది కోలుకుని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపింది. ప్రస్తుతం ఏపీలో 911 యాక్టివ్ కేసులు ఉన్నట్టు ఆరోగ్యశాఖ పేర్కొంది. గడిచిన 24 గంటల్లో ఎంటువంటి కోవిడ్ మరణాలు సంభవించలేదని వెల్లడించింది. కొత్తగా నమోదైన పాజిటివ్ కేసుల్లో నలుగురు రాజ్‌భవన్ సిబ్బందికి కరోనా సోకినట్టు ఆరోగ్యశాఖ పేర్కొంది. జిల్లాల వారీగా కరోనా బాధితులు, కోలుకున్నవారి వివరాలతో ఆరోగ్యశాఖ జాబితా విడుదల చేసింది. కృష్ణా జిల్లాలో గత 24 గంటల్లో 33 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి. దీంతో సోమవారం ఉదయం 12 గంటలకు మొత్తం కోరానా పాజిటీవ్ కేసుల సంఖ్య 2 వందలకు చేరింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తమైంది. ప్రధానంగా విజయవాడలోనే ఎక్కువగా కేసులు నమోదుకావడంతో అధికారులు బెజవాడ నగరంపై ప్రత్యేక దృష్టి సారించారు. పాజిటీవ్ కేసులు ఎక్కువగా ఉన్నప్రాంతాలను ఇప్పటికే హాట్ స్పాట్లుగా ప్రకటించారు. ఆయా ప్రాంతాల్లో గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. కృష్ణలంక, రాణిగారితోట, కుమ్మరిపాలెం, కార్మికనగర్ తదితర ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కృష్ణలంకకు చెందిన లారీ డ్రైవర్ పశ్చిమబెంగాల్ వెళ్లి వచ్చాడు. ఆయన ద్వార 24 మందికి కరోరా సోకింది. నిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఏజెన్సీ, మెట్ట ప్రాంతాలకు కరోనా వైరస్ విస్తరించింది. పోలవరంలో మూడు, గోపాలపురం, టి.నరసాపురం మండలాల్లో ఒక్కో పాజిటివ్ కేసు నమోదు అయ్యాయి. దీంతో అప్ ల్యాండ్ ప్రజల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఇప్పటి వరకు డెల్టా, సెమీ డెల్టా ప్రాంతాలకే పరిమితమైన కరోనా అంతటా వ్యాపిస్తుండటంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లాలోని మంగళగిరి ఆటోనగర్‌లో ఓ ప్రభుత్వ కార్యాలయంలో కరోనా కలకలం రేగింది. కార్యాలయం డ్రైవర్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అయితే గుట్టుచప్పుడు కాకుండా జిల్లా వైద్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం పలువురిని క్వారంటైన్‌కు తరలించారు. డ్రైవర్‌కు కరోనా నిర్ధారణ కావడంతో కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు.

లెహ్, న్యూఢిల్లీ లకోసం హైడ్రోజన్ ఇంధనబస్సు, కారు ప్రాజెక్టు ప్రారంభించిన ఎన్‌టిపిసి- అంతర్జాతీయ ఆసక్తి(ఇఒఐ) కోరుతూ ఆహ్వానం

ఢిల్లీ, ఏప్రిల్27:ం లేహ

కరోనా టీకా వచ్చే వరకు ముందు జాగ్రత్తలే మేలు

కెసిఆర్ తండ్రిలా నిర్ణయాలు తీసుకుంటున్నారు
ప్రజలను ఆదుకునేందుకు బ్యాంకుల్లో డబ్బుల జమ
నాయీ బ్రాహ్మణులకు సరుకులు పంపిణీ
సామాజిక దూరం పాటిస్తూనే ఉండాలని మంత్రి హరీష్ రావు పిలుపు

మెదక్,ఏప్రిల్27(నేటినిజం ప్రతినిది): కరోనా టీకా వచ్చే వరకూ జాగ్రత్తలు పాటించాలని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. ముందు జాగ్రత్తలు పాటించకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయమని హెచ్చరించారు. మెదక్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కాళేశ్వరం కాలువ పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తండ్రిలా నిర్ణయాలు తీసుకుంటున్నారని వెల్లడించారు. కరోనా విపత్తులో పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం బ్యాంకుల్లో డబ్బులు వేస్తోందన్నారు. బ్యాంకులో ప్రభుత్వం వేసిన డబ్బులు ఎక్కడికీ పోవన్నారు. డబ్బులు తీసుకోకపోతే వెనక్కి వెళ్లిపోతాయని దుష్ప్రచారం జరుగుతోందని... ఇది తప్పు అన్నారు. డబ్బులు అవసరం ఉన్న వారు మాత్రమే బ్యాంకుల వద్దకు వెళ్లాలని హరీష్‌రావు సూచించారు. అందరూ వెళ్లి గందరగోళం సృష్టించవద్దన్నారు. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇప్పటికిప్పుడే కరోనా పోదని... నిపుణులు చెబుతున్నారన్నారు. ఇకపోతే నాయీ బ్రాహ్మణులు లాక్ డౌన్ ముగిసాక తమ షాపులు తెరిచినా... తప్పకుండా మాస్కులు ధరించాలని సూచించారు. చేతి అపారం, చేతి నిత్య శుభ్రంగాలని. ఫ్రిజ్‌లో పెట్టి తినవద్దని హరీష్‌రావు సూచించారు.

పసుపును వేడి నీళ్లలో వేసి ఆవిరి పట్టాలని... శానిటైజర్స్‌ను వాడాలని.. సబ్బుతో తరచూ చేతులు కడుక్కోవాలని తెలిపారు. ప్రొటీన్ ఆహార పదార్థాలు, తాజా పండు తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని హరీష్‌రావు తెలిపారు. మెదక్ టౌన్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో నాయి బ్రహ్మణులకు, పాస్టర్లకు సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ... పనిమీద బయటకు వెళ్లినప్పుడు మాస్క్ తప్పని సరిగా ధరించాలని, భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలని కోరారు. నాయి బ్రాహ్మణులకు షాపులు తెరవకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోందన్నారు.

కరోనా లాక్ డౌన్ నుండి రిలాక్సేషన్ కొంత ఇవ్వడానికి సీఎం ఆలోచిస్తున్నారు. ఇప్పటికిప్పుడే కరోనా పోదని...నిపుణులు చెబుతున్నారు. సీఎం అంతా ఆలోచన చేస్తున్నారు. బతుకు దెరువు ఇబ్బంది లేకుండా ఉండేలా కేసీఆర్ తండ్రిలా ఆలోచిస్తున్నారు. నాయి బ్రాహ్మణులు లాక్ డౌన్ ముగిసాక తమ షాపులు తెరిచినా... తప్పకుండా మాస్క్‌లు ధరించాలిసానిటైజర్స్ ను వాడండి. సబ్బుతో తరచూ చేతులు కడుక్కోండి. ప్రొటీన్ ఆహార పదార్థాలు, తాజా పండు తినండి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కరోనాకు టీకా వచ్చే వరకు మనం జాగ్రత్తలు పాటించాలి. దేశాన్ని కాపాడటంలో ప్రతీ వ్యక్తి భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు.

అబద్ధాలను ప్రజలు నమ్మరు: మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, ఏప్రిల్27: రైతులు పండించే ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పండిన మొక్కజొన్నను కేంద్రం కొనుగోలు చేయడం లేదు. పొద్దు తిరుగుడు గింజలను కూడా 25 శాతం మాత్రమే కొంటుంది. 75 శాతం సన్‌ఫ్లవర్‌ను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ధాన్యం కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. శనిగలు కూడా కేంద్రం 25శాతం కొంటే... రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం కొంటుంది. బీజేపీ ఎంపీ అరవింద్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. అబద్ధాలు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధిచెబుతారని తెలిపారు.

ఆర్బీఐది మంచి నిర్ణయం: చిదంబరం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:లాక్‌డౌన్ కారణంగా దెబ్బతిన్న మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమకు ద్రవ్య లభ్యత కోసం రిజర్వు బ్యాంకు రూ.50000 కోట్ల ప్యాకేజీ ప్రకటించటాన్ని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత పీ చిదంబరం స్వాగతించారు. మ్యూచువల్ ఫండ్స్ విభాగంలో నెలకొన్న ఆందోళనలను ఈ ద్రవ్య ప్యాకేజీ తీర్చగలదని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ పెట్టుబడి సంస్థ ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ భారత్‌లోని ఆరు ఫండ్స్‌లో తన పెట్టుబడిని కొద్దిరోజుల క్రితం స్తంభింపజేసింది. దాంతో దేశీయ పెట్టుబడిదారులు ఆందోళనలో పడ్డారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ఆర్బీఐ ద్రవ్య ప్యాకేజీని ప్రకటించింది.

కెసిఆర్ కూపన్స్'తో ఎన్నారై విద్యార్థులకు సహాయం

లండన్,ఏప్రిల్ 27:: గత కొన్ని వారాలుగా కరోనా మహమ్మారి ప్రపంచ దేశాలను వణికిస్తున్న సంగతి తెలిసిందే. దీని వలన ప్రజలు ఆరోగ్యపరంగానే కాకుండా, నితావసరాల పరంగా, ఆర్థికంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్కడి ప్రభుత్వాలు అక్కడ వీలైనంత సహాయం చేస్తున్నాయి, ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది వ్యక్తులు – సంస్థలు ఆపదలో ఉన్నవాళ్లకు వీలైనంత సహాయం చేస్తున్నారు, వారందరికీ టీఆర్ఎస్ ఎన్నారై యూకే విభాగం కృతజ్ఞతలు తెలియజేసింది. తెలుగు రాష్ట్రాల నుండి బ్రిటన్ కు గత సంవత్సరం నుండి వెయ్యిల మంది విద్యార్థులు ఉన్నత చదువు కోసం వచ్చారు. కరోనా మహమ్మారి వల్ల ఇక్కడ విద్యార్థులు వివిధ రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. వారికి ఎన్నారై టీఆర్ఎస్ యూకే విభాగం వీలైనంత సహాయం చేస్తూ వారికి అండదండగా ఉందని ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల తెలిపారు.

టీఆర్ఎస్ పార్టీ 20 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలకు దూరంగా ఉంటూ 'కెసిఆర్ కూపన్స్' పేరుతో సామాజిక దూరాన్ని పాటిస్తూ సుమారు 200 లకు పైగా విద్యార్థులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను వారి స్థానిక దుకాణాలల్లో తీసుకొనేలాగా ఏర్పాటు చేశామని అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి తెలిపారు. కూపన్ ఆవిష్కరించి ప్రోత్సహించిన ఎంపీ సంతోష్ కుమార్ కు అశోక్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్ఫూర్తి తో , మంత్రి కే.టీ.ఆర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు తెలంగాణ ప్రవాసులకు సహాయం చేస్తూ వారిలో మానసికస్థైర్యాన్ని నింపుతున్నామని వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం పేర్కొన్నారు. ఎన్నారై తెరాస యూకే సభ్యులు గత నెల రోజుల నుండి స్థానికంగానే కాకుండా క్షేత్రస్థాయిలో ఎంతోమందికి నిత్యావసరాలు అందించారని, యూకే లో నివసిస్తున్న ప్రవాస తెలంగాణ వారికి ఏదైనా సహాయం కావాలంటే మమ్మల్ని nritrs@gmail.com ద్వారా సంప్రదించవచ్చని సలహా మండలి వైస్ చైర్మన్ సిక్కా చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ దేశమే గర్వించే విధంగా ప్రజలను కరోన మహమ్మారి నుండి కంటికి రెప్పలా కాపాడుతున్నారు. కాబట్టి ప్రజలంతా వారికి సహకరించి సామాజికదూరం పాటించాలని ఉపాధ్యక్షుడు నవీన్ రెడ్డి కోరారు. టీఆర్ఎస్ పార్టీ 20 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయాభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్షా అని తెలిపారు. విద్యర్థులకు అందించిన నిత్యావసరాలకు సహకరించిన అనిల్ కూర్మాచలం, సిక్కా చంద్రశేఖర్ గౌడ్, నవీన్ రెడ్డి, రత్నాకర్ కడుదుల, సతీష్ గొట్టెముక్కల, రమేష్ ఈసెంపల్లి, హరి నవాపేట్, సురేష్ గోపతి,శివ గౌడ్ , రవి ప్రదీప్ పులుసు, సృజన రెడ్డి చాడ తదితరులకు అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కర్నాటకలో మరో 8 కేసులు నమోదు

బెంగళూరు,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య చాపకింద నీరులా నిదానంగా పెరుగుతూనే ఉన్నది. ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుంచి సోమవారం మధ్యాహ్నం 12 గంటల వరకు అక్కడ కొత్తగా ఎనిమిది కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో ఆ రాష్ట్రంలో నమోదైన మొత్తం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 511కు చేరింది. అయితే మొత్తం కేసుల్లో 188 మంది వైరస్ నుంచి పూర్తిగా కోలుకుని డిశ్చార్జి అయ్యారని, 19 మంది మరణించారని కర్ణాటక ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం 304 యాక్టివ్ కేసులు ఉన్నాయని, వారంతా వివిధ ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపింది

దేశ రాజకీయాల్లో టిఆర్ఎస్ ఓ సంచలనం

అద్భుత విజయాలు సొంతం చేసుకున్న ఘనత
తిరుగులేని రాజకీయ నేతగా ఎదిగిన కెసిఆర్
పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నల్లగొండ,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర సమితి దేశ రాజకీయలలోనే సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచిందని మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. వయసు తక్కువే అయిన పరిణితితో పనిచేసి నందునే అద్భుత విజయాలు టిఆర్ఎస్ పార్టీ సొంతం చేసుకుందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ రెండు దశాబ్దాల్లో సిఎం కెసిఆర్ తిరుగలేని నేతగా ఎదిగారని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 19 వసంతాలు పూర్తి చేసుకుని 20 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన టీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ సమకాలీన రాజకీయాలలో తిరుగులేని నేతగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని ఆయన ప్రశంసించారు. మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను సాధించిన నేతగా భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తో అభినందించబడిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం కోసం ఇప్పుడు యావత్ భారతదేశం ఎదురు చూస్తుందన్నారు. సరిగ్గా 19 సంవత్సరాల క్రితం జలదృశ్యంలో గులాబీ పార్టీ పురుడు పోసుకుంటున్న సమయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఐదు వెల మంది తెలంగాణ సాధిస్తామన్న ధైర్యంతో అడుగు వేశారు. అదే సమయంలో మఖలో పుట్టి పుబ్బలో పోతుందంటూ అవహేళనలు, వెట కారాలు చేసిన ఉదంతాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆటువంటి అవహేళనలను, వెట కారలను, చిదరింపులను పటాపంచలు చేస్తూ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ గా తెలంగాణా సాధించిన నేతగా ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆ రోజున అహంకారంతో గెలిచేసిన చంద్రబాబు పార్టీ కార్యాలయానికి తెలంగాణాలో తాళం పడింది. అంతకు మించి అహంకారంతో విర్రవీగిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ కు తాళంపడ్డ విషయాన్ని అందరూ చూస్తునారు. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అధికారాన్ని చేబూని నవసమజ నిర్మాణానికి నాంది పలికింది కేసీఆర్ అని ఆయన అన్నారు. ఇప్పుడు అదే గులాబీ పార్టీ యావత్ భారతదేశానికి దిక్సూచి గా మారిందన్నారు. పాలన ప్రారంభమైన పది నెలల్లోనే సంచలన విజయాలు నమోదు చేసుకోవడమే అందుకు కారణమన్నారు. బట్టలు అరేసుకోవడానికే కరెంట్ తీగలు అన్న చీత్కారపు మాటలను తిప్పి కొట్టడమే కాకుండా 24 గంటల నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టి యావత్ భారతదేశంలో అమలు పరుస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని, అందుకు గర్వపడుతున్నామన్నారు. అది సాధించిన ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. కలలోకూడ ఊహించ నటువంటి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి ప్రారంభించి తెలంగాణ రాష్ట్రాన్ని దాన్యా బండాగారాం మార్చిన శిల్పి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ యే. వ్యవసాయశాఖ చరిత్రలోనే సరికొత్త రికార్డ్ సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు, టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అటువంటి సమర్థవంతమైన నేతగా రాణించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం కోసం ఇప్పుడు యావత్ భారతప్రజానీకం ఎదురు చూస్తుందన్నారు. వాస్తవానికి అద్భుత విజయాలు సాధించిన పార్టీగా టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాల్సిన సందర్భం ఉండేదని అయితే ప్రపంచాన్ని అతులాకుతులం చేస్తున్న కరోనా వైరస్ తో ఆంక్షల నడుమ సాదా సీదా గా చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. భవిష్యత్ లో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి టిఆర్ఎస్ పార్టీనీ ఆశీర్వదిస్తే మరిన్ని సంచలన విజయాలు నమోదు చేసుకోవచ్చని మంత్రి జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,జిల్లా గ్రంథాలయా సంస్థ అధ్యక్షుడు రేఖల భద్రాద్రి,ఐసిడియస్ రీజనల్ కో ఆర్డినేటర్ మాలే శరణ్యా రెడ్డి,మాజీ యంఎల్సీ పూల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌కే ట్రస్ట్ సేవలు వెలకట్ట లేనివి...!!

-25వ వార్డులో...నిత్యావసర సరుకుల పంపిణీ...

వేములవాడ, ఏప్రిల్ 27 (నేటినిజంప్రతినిధి):టి ఆర్ కె చారిటబుల్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివని కౌన్సిలర్ గూడూరు లక్ష్మి మధు అన్నారు. సోమవారం 25వ వార్డులో రెక్కాడితే కానీ... డొక్కాడని కుటుంబాలకు టి ఆర్ కె ట్రస్ట్ డైరెక్టర్ మహేశ్ కుమార్, సభ్యుడు శేఖర్ లు టి ఆర్ కె ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ సూచనల మేరకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గూడూరి లక్ష్మి మధు మాట్లాడుతూ విపత్కర సమయంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను టి ఆర్ కె ట్రస్ట్ అందజేయడం చాలా అభినందనీయమన్నారు.

ఇలా నిరుపేదలకు చేస్తున్న సేవలకు ట్రస్టుకు ట్రస్టు సభ్యులకు వారు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వాసాల రవి, ముప్పిడి శ్రీధర్, టి ఆర్ కె ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

30 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం.

వేములవాడ, ఏప్రిల్ 27 నేటినిజంప్రతినిధి):- వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలో 30 నిరుపేద కుటుంబాలకు సోమవారం ఆ గ్రామ ఎంపిటిసి ,మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం తన సొంత డబ్బులతో నిత్యావసర సరుకులను కొని వారికి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి ఆపద కాల పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు నిరాశలకు సాయం అందించి ఆదుకోవాలని ,లాక్డౌన్ పూర్తయ్యేవరకు మనకు తోచిన సహాయ సహకారాలను అందించాలని , కరోనా వ్యాప్తిని అరికట్టి కరోనా రహిత దేశంగా మార్చుకోవాలని ,ప్రభుత్వం సూచించిన ఆదేశాలను పాటించాలని కోరారు ములుగు ఎమ్మెల్యే సీతక్క ఇచ్చిన గోహంగర్..గో పిలుపు మేరకు రేవంత్ రెడ్డి ,ఆదిశ్రీనివాస్ నాయకత్వంలో సామాజిక బాధ్యతగా తాను ఈ సేవా కార్యక్రమం చేసినట్టు ఆయన తెలిపారు.

రాష్ట్ర సాధనతో పాటు అభివృద్ధితో ముందుకు

కెసిఆర్ ధృడ నాయకత్వమే శ్రీరామరక్ష

నిర్మల్,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చిడమే గాకుండా అద్భుతమైన పాలన ఇస్తోందని పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన ఘనుడు సీఎం కేసీఆర్ అన్నారు .

టిఆర్ఎస్ పార్టీ ఈరోజు ఇన్ని విజయాలు సాధించి ఈ స్థితిలో ఉన్నదంటే దానికి కారణం కెసిఆర్ నాయకత్వం, ఆయన ఇచ్చిన స్ఫూర్తినే కారణమని తెలిపారు. సిఎం కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ పునర్నిర్మాణం ఎంతో అద్భుతంగా జరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్మల్ పట్టణంలోని తన నివాసం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీయం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు యావత్ దేశం దృష్టిని ఆకర్షిస్తున్నాయన్నారు. కాళేశ్వర నిర్మాణం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితో నేడు తెలంగాణ ఎంతో సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... సీయం కేసీఆర్ అడుగుజాడ్లలో నడుస్తూ పార్టీని సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళ్తుతు న్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యరాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గంగ్రత్ ఈశ్వర్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు మారుగొండ రాము, ధర్మాజీ రాజేందర్, రాంకిషన్ రెడ్డి,సుభాష్ రావు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్దనున్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం కొండాపూర్ లో వలస కార్మికులకు మంత్రి అల్లోల అన్నదానం చేశారు.

దేశంలో కోవిడ్-19 కేసులను చికిత్స చేసే వైద్య సిబ్బందికి అవసరమయ్యే పూర్తి తొడుగుల ఉత్పత్తి సామర్థ్యం రోజుకు లక్షకు పైగా ఉంది; ఇప్పటి వరకు సంచిత ఉత్పత్తి సుమారు ఒక మిలియన్ యూనిట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 27:దేశంలో కోవిడ్-19 కేసులకు చికిత్స చేసే వైద్య సిబ్బందికి అవసరమైన ఆరోగ్య రక్షణ తొడుగుల (కవరాల్) ఉత్పత్తి సామర్థ్యం రోజుకు ఒక లక్షకు పైగా ఉంది. కోవిడ్-19 కేసులను ఎదుర్కోవటానికి దేశంలో పిపిఇ తొడుగుల ఉత్పత్తికి బెంగళూరు ప్రధాన కేంద్రంగా మారింది. దేశంలో తొడుగుల ఉత్పత్తిలో దాదాపు యాభై శాతం బెంగళూరు నుండే ఉత్పత్తి అవుతున్నాయి. శరీరం అంతటికి తొడుగులు (పిపిఇ) ఆరోగ్య నిపుణులకు అధిక స్థాయి రక్షణ కోసం ఉద్దేశించిన ప్రత్యేకమైన రక్షణాత్మక సూట్ కాబట్టి, దీనికి ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సూచించిన విధంగా కఠినమైన సాంకేతిక జాగ్రత్తలు అవసరం. మెస్సర్స్ హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ సంస్థని ఏక గవాక్ష సేకరణ ఏజెన్సీగా నియమించింది కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ.

బెంగళూరుతో పాటు, పిపిఇ తొడుగులను ను తమిళనాడులోని తిరుపూర్, చెన్నై, కోయంబత్తూర్, గుజరాత్‌లోని అహ్మదాబాద్, వడోదర, పంజాబ్‌లోని ఫాగ్వారా, లుధియానా, కుసుమ్నగర్, భివాండి, మహారాష్ట్ర, రాజాత్, దుంగర్‌పూర్, నోయిడా, గురుగ్రామ్, మరికొన్ని ప్రదేశాలలో కూడా తయారు చేస్తున్నారు. ఈ రోజు వరకు సంచిత ఉత్పత్తి సుమారు ఒక మిలియన్ తొడుగుల యూనిట్లు.

2020 జనవరి చివరి వారంలో, ఐఎస్ఓ 16003 లేదా దాని సమానమైన ప్రమాణాల ప్రకారం డబ్ల్యూహెచ్ఓ క్లాస్ -3 బహిర్గత వత్తిడి ప్రకారం తొడుగుల సాంకేతిక ప్రమాణం సూచించబడింది. ఇటువంటి పదార్థాలను కొన్ని అంతర్జాతీయ కంపెనీలు తయారు చేస్తున్నాయి, వారు నిల్వల కొరత, మూల దేశాల ఎగుమతుల నిషేధం కారణంగా సరఫరా చేయలేకపోయారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సేకరణ సంస్థ పరిమిత పరిమాణాన్ని మాత్రమే అందించింది.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2020 మార్చి 2 న సాంకేతిక అవసరాన్ని ఖరారు చేసింది. దేశంలో ఆ పదార్థాల లభ్యత, కోవిడ్-19 కేసులను పరిష్కరించే ఆరోగ్య సంరక్షణ నిపుణుల సంప్రదించి వీటిని ఖరారు చేసారు. మార్చి 5 న హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్‌లో ఈ లక్షణాలు-వివరాలను ప్రచురించారు. సేకరణ ప్రక్రియలో పాల్గొనడానికి తగిన సామర్థ్యం ఉన్న తయారీదారులను ఆహ్వానించింది.

ప్రస్తుతానికి, దేశంలో సింథటిక్ బ్లడ్ పెనెట్రేషన్ రెసిస్టెన్స్ టెస్ట్ సౌకర్యాలు ఉన్న నాలుగు ప్రయోగశాలలు ఉన్నాయి. ఇవి కోవిడ్-19 కి అవసరమైన శరీర తొడుగుల (పిపిఇ) ధృవీకరణకు పరీక్షలు కూడా నిర్వహించే సౌకర్యం ఉంది. ఈ నాలుగు ల్యాబ్ లు - సౌత్ ఇండియా టెక్స్‌టైల్స్ రీసెర్చ్ అసోసియేషన్ (సిట్రా), కోయంబత్తూర్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (డిఆర్‌డిఇ), గ్వాలియర్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు కింద రెండు ప్రయోగశాలలు - హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ, అవడి అండ్ స్మాల్ ఆర్మ్స్ ఫ్యాక్టరీ, కాన్పూర్.ఫాబ్రిక్, పిపిఇ తొడుగుల వస్త్రానికి సంబంధించి నిర్వహించే ప్రతి పరీక్ష కోసం, సంబంధిత తయారీదారులు నమూనాలను పంపుతారు, ప్రత్యేకమైన సర్టిఫికేషన్ కోడ్ (యూసిసి - కోవిడ్19) ఇస్తారు. ఈ కోడ్‌లో ఫాబ్రిక్ రకం, వస్త్ర రకం, దాని పరీక్ష తేదీ, పరీక్షా ప్రమాణం, ఇతర సంబంధిత వివరాలు ఉన్నాయి. ఆమోదించిన ప్రతి నమూనాకు జారీ చేసిన యుసిసి ఉత్పత్తికి సంబంధించిన ఏ యూజర్ అయినా ధృవీకరణ కోసం డిఆర్డిఓ, ఓఎఫ్బి, సిత్ర అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురిస్తారు. పరీక్షా విధానాన్ని మరింత క్రమబద్ధీకరించడానికి, పిపిఇ తొడుగుల నాణ్యత నిర్ధారించడానికి సంబంధిత ధృవీకరణను చూపాల్సి ఉంటుంది.

పిపిఇ కిట్లను ఆరోగ్య మంత్రిత్వ శాఖ, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా పంపుతోంది. ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఫార్మాస్యూటికల్స్ విభాగం జౌళి మంత్రిత్వ శాఖ 24లీ7 ప్రాతిపదికన వివిధ పరిశ్రమ సంస్థలు, వాటాదారులు తయారీదారులతో నిరంతరం పనిచేస్తున్నాయి, సరఫరా గొలుసును క్రమబద్ధీకరించడానికి, అడ్డంకులను తొలగించడానికి, ఆరోగ్య సంరక్షణ నిపుణులకు అవసరమైన అన్ని పదార్థాల స్థిరమైన సరఫరాను నిర్వహించడానికి ఈ కృషి జరుగుతోంది.

బయటకు వెళ్లేవారు... మాస్క్‌లు తప్పని సరిగా ధరించాలి

సికింద్రాబాద్, ఏప్రిల్ 27: సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్‌లో వినియోగదారులు సోషల్ డిస్టెన్స్ పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ సిటీలో మోండా మర్కెట్ చాలా పెద్దది. మార్కెట్‌కు వేల సంఖ్యలో కస్టమర్లు వస్తారు. బౌతిక దూరం, కరోనాపై ప్రజలకు పూర్తి అవగాహన వచ్చింది. ప్రతి షాపులో వినియోగదారులు, దుకాణదారులు మాస్కులు ధరించి క్రయవిక్రయాలు జరుపుతున్నారు. నగర పోలీసుల తరపు నుంచి కూడా మాస్క్‌లు ధరించని వారికి అవగాహన కల్పిస్తున్నాం. కొన్ని చోట్ల నిబంధనలు ఉల్లంఘిస్తే ఫైన్ కూడా వేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా లాక్‌డౌన్ నిబంధనలు కఠినంగా పాటించి పోలీసులకు, ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అక్టోబర్‌లో టీ20 ప్రపంచకప్